

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 42 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 12, జనవరి 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# రిజర్వేషన్ల కోసం.. రహస్య మంతనాలు !

- మున్సిపల్ రిజర్వేషన్లపై మళ్లీ రగడ
- నాయకుల చుట్టూ చక్కర్లు కొడుతున్న నకిలీ గాళ్ళు
- జనాభా లెక్కలను పరిగణలోనికి తీసుకోవడం లేదు
- నాయకుల కనసందల్లో రిజర్వేషన్ల కేటాయింపులు?
- భారీ ఎత్తున పలుకుతున్న దళారీల దందా
- బ్రోకర్లంతా గుమికుడి పైసలు పోగు చేసుకుంటున్నారు
- అధికారుల ప్రమేయం కన్నా దళారీల పైరవీలకే పెద్దపీట ?.. ఆస్తులు రాయించుకొని రిజర్వేషన్ల కోసం హామీ ఇస్తున్నారా ?
- ఉద్యమకారుల ఊసే లేదు.. వికలాంగుల మాటే లేదు
- చరిత్రహీనులను చెంతన వేసుకొని తిరుగుతున్న ప్రజాప్రతినిధులు : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో దళారి దందా మళ్లీ మొదలైందని డాక్టర్ బరిగెల శివ లోతైన అంశాలను లేవనెత్తారు. గతంలో మునిసిపల్ ఎన్నికల అనగానే నాయకులు నిజమైన కార్యకర్తలకు నిజమైన ఉద్యమకారులకు అన్యాయం చేస్తూ ప్లాట్లు భూములు కోట్ల రూపాయల డబ్బులు తీసుకొని దళారి వ్యాపారులకు భూకబ్జాదారులకు సీట్లు కేటాయించారని క్షేత్రస్థాయి విమర్శలు కలవన్నారు. ప్రస్తుతం జరగబోతున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే తరహా దళారి పైరవీలు అప్పుడే మొదలయ్యాయని ప్రజలు క్షేత్రస్థాయి విమర్శలు గుప్పిస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో జనాభా లెక్కల ఆధారంగా అత్యధిక సంఖ్య గలిగిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించబడాలి గాని నాయకులకు అనుగుణమైన వ్యక్తులకు పైసా వ్యాపారాలు చేసే వ్యక్తులకు రిజర్వేషన్లు కేటాయించబడే విధంగా మున్సిపల్ శాఖలను శాసిస్తూ తెగ పైరవీలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర


- మిగతా 2లో..

## దళిత మహిళను హత్య చేసి, ఆమె కూతురిని కిడ్నాప్ చేసిన నిందితుడి అరెస్టు

**ఉత్తరప్రదేశ్ జై భీమ్ న్యూస్ :**

ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఒక దళిత మహిళను హత్య చేసి, ఆమె కుమార్తెను కిడ్నాప్ చేసిన నిందితుడిని శనివారం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వ్యక్తిని 22 ఏళ్ల పరాస్ సోమ్ (ఠాకూర్) గా గుర్తించారు. అతను రాజ్‌పుత్ వర్గానికి చెందినవాడు మరియు కాంపౌండర్‌గా పనిచేస్తున్నాడని తెలిసింది. మీరట్ మరియు సహరాన్‌పూర్ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి హరిద్వార్ సమీపంలో నిందితుడిని అరెస్టు చేశారు. అతని అదుపులో ఉన్న యువతిని రక్షించారు. ఇద్దరినీ మీరట్‌కు తీసుకువచ్చినట్లు సమాచారం. యువతి వాంగ్మూలం తీసుకోవడంతో సహా మరిన్ని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. యువతి మరియు నిందితుడు గత మూడు సంవత్సరాలుగా ప్రేమలో ఉన్నట్లు తెలిసింది. ఈలోగా యువతి కుటుంబం ఆమెను మరొక యువకుడితో వివాహం చేసుకావాలని ప్రతిపాదించారు. ఇది తెలిసి, ఆ యువకుడు ఆమెను తీసుకెళ్లడానికి ముందుకొచ్చాడు. దీనికి అడ్డుపడిన ఆమె తల్లిని హత్య చేశాడని తెలిసింది. నేరానికి ఖచ్చితమైన కారణం

- మిగతా 2లో..




## పాఠశాల విద్యార్థులకు వైద్యులు సీపీఆర్ నేర్పిస్తే, వారు ఎన్నో ప్రాణాలు కాపాడుతారు: రేవంత్ రెడ్డి

- హైదరాబాద్‌లో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరు
- తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే సోషల్ డాక్టర్‌ని అన్న సీఎం
- ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని వెల్లడి



6

## సమ్మక్క-సారలమ్మ జాతర తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక

- ప్రపంచానికి మేడారం జాతరను పరిచయం చేస్తాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- జాతర ఏర్పాట్లకు రూ.251 కోట్లు : జనవరి 15లోపు పనుల పూర్తి



5



## కోడి పందేలను అడ్డుకోండి: హైకోర్టు ఆదేశం

**(ఆంధ్రప్రదేశ్, జై భీమ్ న్యూస్)**

సంక్రాంతి పండగకు కోడి పందేలు నిర్వహిస్తే జంతుహింస నిరోధక చట్టం 1960, ఎపి జూద నిరోధక చట్టం-1974 కింద చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లు, ఎసిపిలను హైకోర్టు ఆదేశించింది. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో కోడి పందేలు నిర్వహించే సంప్రదాయ నేపథ్యంలో ఆ చట్టాలను కట్టుదిట్టంగా అమలు చేయాలంది. చట్టాల ఉల్లంఘనలు జరిగితే వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని అధికారులను హెచ్చరించింది. కింది స్థాయి అధికారులు చట్టాలను అమలు చేయకపోతే వారిపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంది. తనిఖీలకు ఎస్ఐ స్థాయికి తగ్గని పోలీసు అధికారి, తహశీల్దార్, భారత జంతు సంక్షేమ బోర్డు ప్రతినిధి లేదా జంతు సంరక్షణ కోసం పనిచేసే ఎనిఒ ప్రతినిధులకు కమిటీలో చోటు కల్పించాలంది. కమిటీ తనిఖీలు చేసి ఉన్నతాధికారులకు సహకరించాలని జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప తీర్పు చెప్పారు.

# ప్రయోగ సామాగ్రికి సీల్డ్ టెండర్ల ఆహ్వానం - డీఐఈఓ ప్రకటన

**వరంగల్, 11 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ఫిబ్రవరి 2వ తేదీ నుండి నిర్వహించబోయే ప్రయోగ పరీక్షల నిమిత్తం జిల్లాలోని 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు అవసరమైన ప్రయోగ సామాగ్రి పంపిణీ కోసం సీల్డ్ టెండర్లు/సీల్డ్ కొటేషన్లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన జిల్లా ల్యాబ్ సామాగ్రి సమీకరణ కమిటీ (డిస్ట్రిక్ట్ ల్యాబ్ ప్రొక్యూర్‌మెంట్ కమిటీ) ఆధ్వర్యంలో అర్హులైన ప్రయోగ సామాగ్రి పంపిణీదారుల నుండి టెండర్/కొటేషన్ దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. నిర్ధారిత షెడ్యూల్ ప్రకారం టెండర్/సీల్డ్ కొటేషన్ దరఖాస్తుల అమ్మకం 12-01-2026 నుండి 16-01-2026 వరకు ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. సీల్డ్ కొటేషన్ల (బాక్స్) తెరవడం 17-01-2026 సాయంత్రం 4:00 గంటలకు నిర్వహించనుండగా, అదే రోజు ల్యాబ్ మెటీరియల్ బిడ్డర్ల తుది ఎంపిక కూడా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. టెండర్‌లో పాల్గొనే పంపిణీదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు సంస్థ రిజిస్ట్రేషన్, జీఎస్టీ సర్టిఫికేట్, ఆదాయ ధృవీకరణ, వార్షిక టర్నోవర్ తదితర అవసరమైన ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా సమర్పించాలని డీఐఈఓ స్పష్టం చేశారు. దరఖాస్తు విధానం, ఇతర పూర్తి వివరాల కోసం సంబంధిత వారు ఇంటర్ విద్య కార్యాలయం, వరంగల్‌ను సంప్రదించాలని సూచించారు.

# ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం: డిప్యూటీ సీఎం బట్టి



**గోదావరిఖని, 11 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం గోదావరిఖనిలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్కాములు, దోపిడీలకే పరిమితమై పేదల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. ప్రజలకు న్యాయం చేయాలంటే ముందుగా తన ఇంట్లోనే న్యాయం చేయగలగాలి అంటూ మాజీ సీఎం కేసీఆర్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అలాగే, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో పేదల జీవితాల్లో మార్పు ఖాయమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి అర్హుడికి సొంతింటి కల నెరవేరుతుందని ఉప ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు.

# సామాజిక బాధ్యతకు నిదర్శనంగా గూడూరులో రక్తదాన శిబిరం

**కమలాపూర్, 11 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**



హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో స్వామి వివేకానంద 163వ జయంతి (జాతీయ యువజన దినోత్సవం) సందర్భంగా గూడూరు గ్రామంలో పాత హైస్కూల్ ఆవరణలో మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు. గ్రామ ఉద్యోగులు, గ్రామ యువత ఆధ్వర్యంలో జీవన్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. గ్రామానికి చెందిన యువత సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ఉత్సాహంగా రక్తదానం చేసి శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గూడూరు గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్ మాట్లాడుతూ---రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడటం గొప్ప సేవ అని, రక్తానికి ప్రత్యామ్నాయం ప్రపంచంలో ఎక్కడా లేనందున దాతల ద్వారా మాత్రమే రక్తాన్ని సేకరించి అత్యవసర సమయాల్లో ప్రాణాలను రక్షించగలమన్నారు. గ్రామానికి చెందిన 35 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసినట్లు తెలిపారు. శిబిర నిర్వాహకుల్లో ఒకరైన జక్కు రజనీకాంత్ మాట్లాడుతూ---స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని ఈ శిబిరాన్ని నిర్వహించామని, అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి రక్తం అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. రక్తదానం ద్వారా ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. బ్లడ్ డోనర్, బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) మాట్లాడుతూ---50 కేజీలకు పైగా బరువు, ఆరోగ్యంగా ఉన్న 18--60 సంవత్సరాల స్త్రీ--పురుషులు ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి వనజ కళాధర్, జక్కు రజనీకాంత్, కన్నె రాజు (స్విమ్మర్ రాజు)తో పాటు గుడికందుల సురేష్, కొమ్ము నాగరాజు, గన్నెబోయిన సందీప్, బండి అఖిల్, ర్యాకం సుధాకర్, నద్దునూరి కుమార్, బండి సురేష్, జక్కు దిలీప్, అచ్చే అరుణ్, బూడిద రాణేష్, అంకతి రాజ్ కుమార్, గాజుల నరేష్, మాడిశెట్టి శివకృష్ణం రాజు, జక్కు రాజేష్, గాజుల రమేష్, గుడికందుల మధు, అవునూరి రంజిత్ కుమార్, పత్తిపాక బలరాం, కుమ్మరి ప్రసాద్, చేరాల సదానందం, బండి నాగరాజు, రవి, వంశీనందు, బత్తిని రాజ్ కుమార్, ఉప్పు శివ రాజ్, చేరాల రవి, కుమ్మరి రాజు, నన్నెబోయిన శ్రీశైలం, గాజుల రామకృష్ణ, పిల్లల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేసినందుకు నిర్వాహకులు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# రిజర్వేషన్ల కోసం రహస్య మంతనాలు

మొదటి పేజీ తరువాయి

వ్యాప్తంగా దరారి బ్రోకర్ గాళ్ళు, భూ కబ్జాదారులు,నకిలీ నాయకులు,రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతూ ఎలాగైనా వాళ్ళ సామాజిక వర్గానికి సంబంధించిన రిజర్వేషన్లు దక్కించుకోవడం కోసం కోట్ల రూపాయలు పట్టుకొని పైరవీలకు ఎగబడుతున్నారని రాష్ట్రవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్న తీరును బట్టి వాళ్లను పసిగట్టేందుకు, నియంత్రించేందుకు పోలీస్ నిఘా విభాగం ఇంటెలిజెన్స్ విభాగం తీవ్రమైన కసరత్తులు చేస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు సిద్ధపరుస్తున్నారని పేర్కొన్నారు.దళారీ గాల్లను ప్రోత్సహిస్తున్న నాయకుల డేటాను సూక్ష్మంగా పసిగడుతూ సేకరిస్తున్నారన్నారు.రాజకీయ నాయకుల కదలికలు దగ్గరి కోణంలో పసిగడుతూ ఆరాతీస్తున్నారు అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయ నాయకుల కదలికలపై నిఘా వర్గాల నిఘా పకడ్బందీగా సాగితేనే దళారి పైరవీలకు అవకాశం ఉండదని సూచించారు.అప్పుడే రాజకీయ నాయకుల చుట్టూ భూకబ్జాదారులు దళారీ బ్రోకర్ గాళ్ళు వాళ్లకు అనుకూలమైన పోలీస్ అధికారులు పదవుల్లోకి వస్తే గెలుపు సునాయాసంగా అవుతుందని ఇతర పార్టీలను కట్టడి చేయగల ఫలానా సిఐలు మనకు అవసరమని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్లో పోస్టింగ్ ల కోసం పైరవీలు జోరుగా సాగుతున్నాయి అన్నారు.రిజర్వేషన్లను దక్కించుకోవడం కోసం ఆగ మేఘాల మీద హైదరాబాదుకు ప్రయాణం అవుతున్న నాయకులు చుట్టు సంచుల మూటాలతో ఆశావాహులు తిరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అన్నారు.ప్రస్తుతం జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలు మారినోళ్లే కాంగ్రెస్ పార్టీ పెత్తందారులుగా వ్యవహరిస్తున్నారని పార్టీలు మారిన వ్యక్తులకు అవకాశాలు ఇస్తే కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన నిజమైన నాయకులకు నిజమైన కార్యకర్తలకు అవకాశాలు పూర్తిగా మరుగున పడే ఆస్కారం ఉందన్నారు.అసలుకే ప్రజా సమస్యలపై పట్టింపు లేకుండా మురికి చెత్త కన్నా అధ్వానంగా తయారుచేసిన మున్సిపల్ శాఖను మరింత భ్రష్టు పట్టించేందుకు మున్సిపల్ రిజర్వేషన్ల మార్పును తెరమిదికి తీసుకొస్తున్నారని రిజర్వేషన్లలో జనాభా ప్రాతిపదికను తప్పకుండా స్వీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజా ప్రతినిధుల పద్ధతి మారకపోతే వాళ్లకే ప్రమాదం ముంచుకొస్తుందని గుర్తు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా భూకబ్జాదారులే ఆశవాహక అభ్యర్థులలో ముందుంటున్నారని నిజాయితీ కలిగిన కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు.రాజకీయ ఎన్నికల పోరులో భాగంగా ముందస్తుగానే సామాన్యులపై కేసులు పెట్టిస్తూ ఆశవాహులపై దాడులు చేయిస్తూ పార్టీలు మారిన నాయకులే రాజకీయ లబ్ధికోసం కక్కుర్తి పడుతూ కాంగ్రెస్ పార్టీని ప్రజల ముందు దోషిగా నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.పైసా కోసం ఆశపడి దిగజారితే ప్రజాసేవను చేసే వాళ్ళు ఎవరంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు.మనస్సాక్షిని చంపుకుని ప్రజలకు మోసం చేయాతలపెట్టాలని చూస్తే తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరించారు.గతంలో మున్సిపల్ ఎన్నికల్లో ఎక్కడ వికలాంగులకు అవకాశాలు దక్కలేదని అర్బన్ పరిధిలో గల వికలాంగుల హక్కులను పరిరక్షించుకోవడం కోసం కచ్చితంగా వికలాంగులకు పెద్ద ఎత్తున రిజర్వేషన్లు కల్పించాలని దానిని పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల అవుతుండగా వికలాంగులకు ఇప్పటివరకు ఏ విధమైనటువంటి అవకాశాలు దక్కలేదని కనీసానికి ఈసారైనా మున్సిపల్ ఎన్నికల్లో వికలాంగులకు తగినంత మేలు చేస్తూ న్యాయం చేకూర్చే విధంగా ప్రతి నియోజకవర్గంలో వికలాంగులకు మెండైన అవకాశాలను రిజర్వేషన్ల రూపంలో కల్పించి తీరాలన్నారు.రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు వికలాంగులపై గౌరవ మర్యాదలను చాటుకుంటేనే ఆయా పార్టీలు వాళ్ళ రాజకీయ ఆత్మగౌరవాన్ని కాపాడుకున్న వాళ్లు కాగలరన్నారు.బీసీలకు పెద్దపీట వేయకపోతే ప్రభుత్వం దెబ్బతినడం ఖాయమన్నారు.రాష్ట్ర పరిధిలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు బీసీలకు రిజర్వేషన్ల హక్కులు కల్పించుకునే సదవకాశాన్ని ప్రభుత్వం కాపాడుకోవాలన్నారు.అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఉద్యమకారులకు ఎక్కడ అవకాశాలు లభించలేదని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారులను ప్రత్యేకంగా గుర్తించి రాజకీయపరమైన అవకాశాలను కల్పించాలని సూచించారు.ఉస్మానియా కాకతీయ విద్యార్థి ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాలను త్యాగం చేసుకున్నారని 12 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు అనుకున్న స్థాయిలో విద్యార్థి ఉద్యమకారులకు సరైన సముచిత స్థానం దక్కిన దాఖలాలు లేవన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున పైరవీలు సాగుతున్నాయని వాటన్నింటినీ నియంత్రించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి రంగంలోనికి దిగాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన నాయకులకు మొదటి ప్రాధాన్యతను కల్పిస్తూ అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ నిజాయితీని కనపరచాలని లేదంటే పార్టీలు మారినోళ్లే కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆ థ పాతాళానికి తొక్కేయగలరు అంటూ గుర్తు చేశారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అసత్య ప్రచారం ఖండన

**కేయూ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్**

**వరంగల్, జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

సోషల్ మీడియాలో రోడ్లు భవనాలు, సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై జరుగుతున్న అసత్య, దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి 1999 నుంచి నేటి వరకు ఆరుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి పార్లమెంట్ సభ్యునిగా ప్రజల ఆమోదంతో ఎన్నికైన ప్రజానాయకుడని గుర్తు చేశారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ నల్లగొండ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసి తొమ్మిది రోజులు నిరాహార దీక్ష చేసిన ఉద్యమకారుడిగా కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. తన కుమారుడు ప్రతీక్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తర్వాత, ఆయన జ్ఞాపకార్థంగా నల్లగొండ నడిబొడ్డున కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల కోసం వృత్తి విద్యా--నైపుణ్య కళాశాలను ఏర్పాటు చేసి సుమారు ఆరు కోట్ల రూపాయలను తన సొంత నిధుల నుంచి వెచ్చించి పేద విద్యార్థులకు అండగా నిలిచారని తెలిపారు. అలాగే ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు, జాబ్ మేళాలు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు, భూసార పరీక్షల ద్వారా రైతులకు మద్దతు ఇస్తున్నారని చెప్పారు. ఇలాంటి తెలంగాణ ఉద్యమకారుడిపై అసత్య ప్రచారం చేయడం దౌర్భాగ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండను ఒక స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో మున్సిపాలిటీ స్థాయిలో ఉన్న నల్లగొండను కార్పొరేషన్ స్థాయికి తీసుకువచ్చిన ఘనత కోమటిరెడ్డి వెంకటరెడ్డికే దక్కుతుందని అన్నారు. పేద విద్యార్థులు వైద్య, ఇంజనీరింగ్, నల్సార్ వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల్లో చదువుకునేలా ఆర్థిక సహకారం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్న నాయకుడని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో మహిళా కలెక్టర్ల బదిలీల విషయంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో విష ప్రచారం సాగించడం సరైంది కాదన్నారు. ఐఏఎస్ అధికారుల బదిలీలు ముఖ్యమంత్రి పరిధిలో ఉంటాయని, కావాలని బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. వ్యూస్, సబ్స్క్రైబర్ల కోసం ఇలాంటి అసత్య ప్రచారం చేస్తే సహించబోమని హెచ్చరించారు. పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించాలనే లక్ష్యంతో నల్లగొండ జిల్లాకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ తీసుకువచ్చిన చరిత్ర కూడా కోమటిరెడ్డి వెంకటరెడ్డిదేనని ఆరేగంటి నాగరాజు గౌడ్ స్పష్టం చేశారు.



# నేర రికార్డుల నిర్వహణపై సిసిఆర్బీలో పోలీస్ కమిషనర్ తనిఖీలు





**వరంగల్, 11 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని సిసిఆర్బీ కార్యాలయాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శనివారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా, సెక్షన్ల వారిగా పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల వివరాలు, వారు నిర్వహిస్తున్న రికార్డులు, వాటిలో నమోదు చేసిన అంశాలపై సంబంధిత సెక్షన్ సిబ్బందిని కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రౌడీ షీట్లు, జైల్ రిలీజ్ కేసులు, ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ కేసులు, మిస్సింగ్ కేసులు, ఎం.సి.ఆర్., విచారణలు, చోరీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, నేరాలు, మహిళలపై నేరాలకు సంబంధించిన రికార్డుల నిర్వహణపై ఆయన సమగ్రంగా పరిశీలించారు. తనిఖీల సందర్భంగా రికార్డుల నిర్వహణ పద్ధతులు క్రమబద్ధంగా ఉండాలని, కేసుల సమాచారం ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల భద్రత, న్యాయసత్వరత కోసం సిసిఆర్బీ కీలక పాత్ర పోషిస్తుందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, ఏసీపీలు డేవిడ్ రాజు, జనార్ధన్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, సంజీవ్, మల్లయ్య, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రావుతో పాటు సిసిఆర్బీ విభాగానికి చెందిన ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మికుల శ్రమ దోపిడీకి కేంద్రం వత్తాసు

### నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కోరుతూ బీఆర్ఎస్ సదస్సు

**హన్మకొండ, 11 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**




కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు నూతన లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఉన్నాయని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రంలో ఆదివారం జిల్లా స్థాయి ఉద్యోగ--కార్మిక హక్కుల సాధన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ దశాబ్దాల పోరాటాలతో కార్మికులు సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కాలరాస్తోందని విమర్శించారు. 29 పాత కార్మిక చట్టాలను రద్దు చేసి 44 చట్టాలను తొలగిస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం పూర్తిగా కార్మిక వ్యతిరేక చర్య అన్నారు. నూతన చట్టాల వల్ల కనీస వేతనం, సెలవులు, నిరసన హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని, 8 గంటల పని విధానం స్థానంలో నిర్బంధ 12 గంటల విధానం తీసుకురావాలని ప్రయత్నం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. కార్మికుల శ్రమ దోపిడీకి కేంద్రం బహిరంగంగానే వత్తాసు పలుకుతోందని అన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం ద్వారా కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. రైతు చట్టాలను ఉద్యమంతో వెనక్కి తీసుకున్నట్లే, ఈ కార్మిక చట్టాలను కూడా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయబోమని తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన తీర్మానం చేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఇప్పటికే రాష్ట్ర స్థాయి సదస్సులు నిర్వహించారని గుర్తు చేశారు. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ఉద్యోగులు, కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో జిల్లా కన్వీనర్ నాయిని రవి, జిల్లా కో-కన్వీనర్ మల్లేశం, పోస్టల్, బీఎస్ఎన్ఎల్ తదితర ఉద్యోగ సంఘాల నాయకులు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, సంఘటిత-అసంఘటిత రంగాల కార్మిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వ బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి





**వరంగల్, 11 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ నగరంలోని కీర్తి గార్డెన్‌లో తెలంగాణ విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి, సంఘం ఆహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విశ్వబ్రాహ్మణ కుల దైవం చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణ సంఘాల కుటుంబ సభ్యులు ఏకతాటిపై నిలబడి సహకరించిన తీరు అభినందనీయమని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నివసిస్తున్న విశ్వబ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులందరూ సమన్వయంతో కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి విశ్వబ్రాహ్మణ కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో విశ్వబ్రాహ్మణుల కోసం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి 250 గజాల స్థలాన్ని ఇప్పటికే కేటాయించామని తెలిపారు. ఈ భవనం సంఘ కార్యకలాపాలకు కేంద్రంగా మారేలా పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. అదేవిధంగా, ఇంటి స్థలాలు కలిగిన విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద తప్పకుండా ఇళ్లు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని, ఈ వర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై మీడియా కథనాలు... తీవ్రంగా స్పందించిన జగ్గారెడ్డి

**హైదఅబశ్రీశ్రీరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై ఇటీవల మీడియాలో వచ్చిన కథనాలపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై వచ్చిన నిరాధార కథనాలను ఆయన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఎదుటి వ్యక్తిపై బురద జల్లే ఇలాంటి సంప్రదాయం ఏమాత్రం మంచిది కాదని ఆయన అన్నారు. ఎవరైనా దురుద్దేశపూర్వకంగా అలాంటి వార్తలు రాయాలని ప్రోత్సహించినా అది సరికాదని అన్నారు. మంత్రిపై అలాంటి రాతలకు ఎవరైనా ప్రోత్సహిస్తే అది చాలా పెద్ద తప్పు అవుతుందని అన్నారు. ఉద్దేశపూర్వకంగా కథనం రాసిన వారితో పాటు ప్రేరేపించిన వారిది కూడా తప్పే అన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అంచలంచెలుగా ఎదిగిన నాయకుడని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఆయన ఒక చరిత్ర అని పేర్కొన్నారు. ఒక ఆడ, మగ మాట్లాడితే పెడార్థాలు తీస్తారా అంటూ ఆయన దుమ్మెత్తి పోశారు. పనిగట్టుకుని బురద జల్లడానికి ఇదేమైనా ప్రజా సమస్యనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఇలాంటి వార్తలు రాయడానికి బదులు ప్రజల వద్దకు వెళ్లి సమస్యలను బయటకు తీసుకు రావాలని సూచించారు. చేతిలో కలం ఉందని ఇష్టారీతిన రాతలు రాస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అప్పులు చేసి ప్రజలకు సేవ చేసే మమ్మల్ని బద్నాం చేయాలని చూస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జగ్గారెడ్డి తీవ్ర పదజాలం ఉపయోగించారు.

## గొట్టిముక్కల కేశవరావు కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు



**గీసుగొండ, 11 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ఊకల్లు (హవెలి) గ్రామానికి చెందిన మాధవరావు దశదిన కర్మ కార్యక్రమంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త గొట్టిముక్కల కేశవరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పరామర్శించి, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని, మనోధైర్యం కోల్పోకుండా ముందుకు సాగాలని సాంత్వన తెలిపారు. తమ కుటుంబానికి ఎదురైన ఈ తీరని లోటు పట్ల ఆమె తీవ్ర సానుభూతి వ్యక్తం చేశారు. ఇటువంటి కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని, మృతుడికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యుల కన్నీటి దృశ్యాలు అందరినీ కలచివేశాయి. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణిగా సామాజిక సేవలో నిరంతరం ముందుండే ఎర్రబెల్లి ఉషమ్మ సేవా భావనను పలువురు ప్రశంసించారు. ప్రజా సేవ, దాతృత్వ కార్యక్రమాలు, ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు భరోసా కల్పించడంలో ఆమె చూపుతున్న మానవీయత అభినందనీయమని గ్రామ పెద్దలు తెలిపారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవలు కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

## 'కంద విహారం' పద్య కవితా సంపుటి ఆవిష్కరణ



**హన్మకొండ, 11 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రముఖ కవి వరిగొండ కాంతారావు రచించిన 'కంద విహారం' పద్య కవితా సంపుటి ఆవిష్కరణ సభను ఆదివారం ఉదయం గం.10.30 నిమిషాలకు శ్రీ అరవింద సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని అరవింద ఆశ్రమం, హనుమకొండ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆలోచనావేత్త, రచయిత ప్రొఫెసర్ బన్న అయిలయ్య గ్రంథన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పద్య సాహిత్యానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను, సమకాలీన సమాజంలో పద్య కవిత్వం పోషిస్తున్న పాత్రను వివరించారు. 'కంద విహారం' పద్య కవితా సంపుటి తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని సంపాదిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సభలో సాహితీవేత్తలు, కవులు, పాఠకులు, అరవింద సొసైటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## లైబ్రరీ సైన్స్‌తో విస్తృత ఉద్యోగావకాశాలు

### కేయూ రిజిస్ట్రార్ ప్రొ. వి. రామ చంద్రం





**హన్మకొండ, జనవరి 11, 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ దూర విద్యా కేంద్రంలో ఆదివారం బి.ఎల్.ఐఅబశ్రీశ్రీ.ఎస్.సీ విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొ. బి. సురేష్ లాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేయూ రిజిస్ట్రార్ ప్రొ. వి. రామ చంద్రం హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొ. రామ చంద్రం మాట్లాడుతూ, లైబ్రరీ సైన్స్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ రంగాల్లోనూ విస్తృత ఉద్యోగావకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ లైబ్రరీ నైపుణ్యాలు పెంపొందించుకుంటే మరింత మెరుగైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. దూర విద్యా కేంద్రం డైరెక్టర్ ప్రొ. సురేష్ లాల్ మాట్లాడుతూ, గ్రంథలయ శాస్త్ర కోర్సులను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్నామని, విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఫలితాలను సకాలంలో ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డా. బి. రాధికా రాణి, కౌన్సిలర్లు డా. ఎం. అంజయ్య, వి. కృష్ణమాచార్య, డా. కె. ఇంద్రసేనా రెడ్డి, డా. నిరంజన్, డా. జగదీష్ తదితరులు ప్రసంగించి విద్యార్థులకు మార్గదర్శక సూచనలు చేశారు. విద్యార్థులు ఎన్. శివాజీ గౌడ్, జార్జ్, అశోక్, క్రాంతి, మంజుల, రాధిక, లావణ్య, రామ దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, అతిథులను సన్మానించి కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.

## ఐక్యతతోనే హక్కుల సాధన గాజుల అంజయ్య

### తెలంగాణ రాష్ట్ర వారాల కుల సంఘం అధ్యక్షులు




**హసన్‌పర్తి, 11 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

ఐకమత్యంగా ఉంటేనే హక్కులు సాధించుకోవచ్చని తెలంగాణ వారాల కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల అంజయ్య అన్నారు. ఆదివారం హసన్‌పర్తి వారాల కుల సంఘ భవనంలో ఇటీవల ఎన్నికైన రాష్ట్ర కమిటీ పరిచయ కార్యక్రమం వరంగల్ జోనల్ అధ్యక్షుడు గుండమీది రవిందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జోనల్ కమిటీ సభ్యులతో పాటు వివిధ గ్రామాల కుల సంఘాల కమిటీ కార్యవర్గ సభ్యుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు గాజుల అంజయ్య మాట్లాడుతూ---తెలంగాణ ప్రాంతంలో వారాల కులంలో అత్యంత పేదరికాన్ని అనుభవిస్తున్న కుటుంబాలు ఉన్నాయని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, వారాల కులాన్ని బీసీ జాబితాలో ఉపకులం 'డి' సీరియల్ నంబర్ 43గా గుర్తించిందని తెలిపారు. ఈ సాధనకు కృషి చేసిన కుల పెద్దల భాగస్వామ్యాన్ని ఆయన అభినందించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ స్థాయిలో కూడా వారాల కులాన్ని ఓబీసీ జాబితాలో చేర్చేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, త్వరలోనే ఆ దిశగా శుభవార్త వినిపించనుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్‌లో తెలంగాణ వారాల కుల సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కుల సంఘం బలోపేతంలో ప్రతి సభ్యుడి పాత్ర కీలకమని, కలిసి పనిచేసి కులాన్ని పటిష్టం చేయాల్సిన బాధ్యత కమిటీలపై ఉందన్నారు. కుల సంక్షేమం, అభివృద్ధిలో కమిటీలు పూర్తి స్థాయిలో పనిచేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పావుశెట్టి నర్సింహరాములు, కోశాధికారి పావుశెట్టి రమణయ్య, సీనియర్ ఉపాధ్యక్షులు కందుకూరి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట నరేష్, రాష్ట్ర సలహాదారు పావుశెట్టి వెంకటేషం, రాష్ట్ర కార్యదర్శి అల్లం బాలరాజు, రాష్ట్ర మహిళా కార్యదర్శి పావుశెట్టి కృష్ణవేణి, వరంగల్ జోనల్ కార్యదర్శి సంజీవ్, కోశాధికారి గంట నాగేశ్వర్, గ్రామ అధ్యక్షులు--ప్రధాన కార్యదర్శులు పావుశెట్టి రాజు, గుండమీది కృష్ణమోహన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కాకాని లక్ష్మణమూర్తి తదితర కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరణ





**ఆరో సంవత్సరంలోకి అడుగుపెట్టిన కార్యక్రమం**

**హన్మకొండ, 11 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లాలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రతి నెల రెండో ఆదివారం నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరణ కార్యక్రమం ఈ రోజు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరిగింది. గత ఐదేళ్లుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం ఆరో సంవత్సరంలోకి అడుగుపెట్టడం విశేషంగా నిలిచింది. సామాజిక చైతన్యానికి, రాజ్యాంగ అవగాహనకు ప్రతీకగా ఈ కార్యక్రమం ప్రజల ఆదరణ పొందుతోంది. అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ కన్వీనర్ బండి అశోక్ ఆధ్వర్యంలో ప్రతి నెల రెండో ఆదివారం ఉదయం 9:30 గంటలకు ఈ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ ప్రస్తావనను పఠించి, అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బన్న ఐలయ్య మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని, ఆయన రచించిన భారత రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం కల్పించిందని అన్నారు. రాజ్యాంగ విలువలు ప్రజల జీవితాల్లో అమలులోకి వచ్చినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ముఖ్య అంశాలను ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చిన్న పుస్తక రూపంలో ముద్రించి, గ్రామగ్రామాన పంపిణీ చేయాలని సూచించారు. రాజ్యాంగంపై అవగాహన పెరిగితేనే సామాజిక సమానత్వం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా రిటైర్డ్ డి.ఎస్.పి దామెర నర్సయ్య, డాక్టర్ పుచ్చ లక్ష్మీనారాయణ, డిటి రమేష్, డాక్టర్ రామ్మోహన్, సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత మేడం శారద వెంకటరమణ, సింధుజ చైతన్య, వకుల, పనికిల శ్రీను, పోతుల కొమ్మాల్, కడారి కుమార్, మేడ రంజిత్, శేషాద్రి నాగరాజు, చదవాల సారంగపాణి, గొర్రె రమేష్, కుమార్ తదితరులు పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు కేవలం మాటల్లో కాకుండా ఆచరణలోకి రావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం వంటి సూత్రాలు సమాజంలో బలపడితేనే అంబేద్కర్ కలలుగన్న భారతదేశం సాకారం అవుతుందని తెలిపారు. క్రమశిక్షణతో, నిరంతరంగా ఆరు సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం యువతలో చైతన్యం కలిగిస్తూ, సామాజిక మార్పుకు దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో రాజ్యాంగ అవగాహన సదస్సులు, విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

## దక్షిణ జోన్ ఈస్ట్ అంతర్ విశ్వవిద్యాలయ హాకీ టోర్నీలో కేయూ పురుషుల జట్టు



**హన్మకొండ, 11 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ పురుషుల హాకీ జట్టు దక్షిణ జోన్ ఈస్ట్ అంతర్ - విశ్వవిద్యాలయ హాకీ టోర్నీలో పాల్గొననుంది. 2025--26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ టోర్నీని చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీ ఆధ్వర్యంలో జనవరి 12 నుంచి 16 వరకు నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ప్రొఫెసర్ వై. వెంకయ్య తెలిపారు. ఈ టోర్నీకి కాకతీయ యూనివర్సిటీ తరఫున ఎంపికైన విద్యార్థులు వివిధ కళాశాలలకు చెందిన ప్రతిభావంతులని తెలిపారు. ఎంపికైన ఆటగాళ్లలో గోపి ప్రవీణ్, యు. అరవింద్, వి. సుదర్శన్, ఎం. నాగేశ్, షేక్ సోహెల్ అబ్బాస్, చ. వంశీ, మహమ్మద్ ఉస్మాన్ ఘని ఖాన్, వి. సందీప్, ఏ. అఖిల్, బి. అభినాష్, కె. నాగేంద్రబాబు, కె. జంగు, ఏ. మారుతి, బి. అఖిల్, జి. రాజు, ఎన్. మల్లేష్, సయ్యద్ జునైద్ అహ్మద్, కె. వెంకటేష్ ఉన్నారు. జట్టుకు కోచ్‌గా వరంగల్ బొల్లికుంటలోని వీసీపీఈ కళాశాల శారీరక విద్యా సంచాలకులు మిస్టర్ సయ్యద్ యాసీన్ వ్యవహరించనుండగా, హనుమకొండలోని కనిష్కా డిగ్రీ కాలేజీ శారీరక విద్యా సంచాలకులు మిస్టర్ కె. రాకేష్ జట్టు మేనేజర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధికారులు ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జట్టు విజయవంతంగా పోటీలో రాణించాలని ఆకాంక్షించారు.

## 58వ సీనియర్ జాతీయ ఖో-ఖో ఛాంపియన్‌షిప్‌లో ఉత్కంఠ పోరాటాలు






**కాజీపేట, 11 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న 58వ సీనియర్ జాతీయ ఖో-ఖో ఛాంపియన్‌షిప్ 2025--26 శనివారం రోజున మహిళల, పురుషుల విభాగాల్లో ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లతో క్రీడాభిమానులను ఆకట్టుకుంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జట్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ పోటీలకు మరింత ఉత్సాహాన్ని నింపాయి. మహిళల విభాగంలో అస్సాం--జమ్మూ కాశ్మీర్ మధ్య జరిగిన మ్యాచ్‌లో అస్సాం జట్టు పూర్తి ఆధిపత్యం కనబరిచి 28--8 స్కోర్‌తో 20 పాయింట్లు, ఇన్నింగ్స్ ఆధిక్యంతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అస్సాం తరఫున రంజనా, కళ్యాణి అద్భుతంగా రాణించారు. అలాగే మధ్యభారత్--బిహార్ మధ్య జరిగిన పోరులో మధ్యభారత్ జట్టు 40--4 స్కోర్‌తో 36 పాయింట్లు, ఇన్నింగ్స్ తేడాతో బిహార్‌పై భారీ విజయం నమోదు చేసింది. ఈ విజయంలో రోహిణి ఇదోన్, ఇరా భట్ కీలక పాత్ర పోషించారు. మరోవైపు తెలంగాణ--ఆల్ ఇండియా పోలీస్ మధ్య జరిగిన మ్యాచ్‌లో తెలంగాణ జట్టు 23--10 స్కోర్‌తో 13 పాయింట్లు, ఇన్నింగ్స్ ఆధిక్యంతో గెలుపొందింది. తెలంగాణ తరఫున అఖిల, జంగుబాయి, అస్న్రూష కె తమ ప్రతిభతో జట్టు విజయానికి బాటలు వేశారు. పురుషుల విభాగంలో రాజస్థాన్--చండీగఢ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ జట్టు 25--16 స్కోర్‌తో 9 పాయింట్లు, ఇన్నింగ్స్ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మనీష్, హరీష్ మెరుగైన ప్రదర్శన కనబరిచారు. హర్యానా--హిమాచల్ ప్రదేశ్ మధ్య జరిగిన పోరులో హర్యానా జట్టు 34--24 స్కోర్‌తో 10 పాయింట్ల తేడాతో హిమాచల్ ప్రదేశ్‌ను ఓడించింది. హర్యానా విజయంలో ధ్రువ, గౌరవ్ కీలకంగా రాణించారు. విదర్భ--గోవా మధ్య జరిగిన మ్యాచ్‌లో విదర్భ జట్టు పూర్తి ఆధిపత్యంతో 38--4 స్కోర్‌తో 34 పాయింట్లు, ఇన్నింగ్స్ ఆధిక్యంతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో దిల్రాజ్ సింగ్, ఫైజల్ ఖాన్, రషాన్ పివాల్ అద్భుత ఆటతీరుతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఛాంపియన్‌షిప్‌లో ఇంకా మిగిలిన మ్యాచ్‌లు కూడా ఇదే ఉత్కంఠతో సాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జట్లతో కాజీపేట ఖో-ఖో మైదానం క్రీడాభిమానుల హర్షధ్వానాలతో కళకళలాడుతూ, జాతీయ స్థాయి క్రీడా పండుగను తలపిస్తోంది.

## జనసేన పార్టీ కీలక నిర్ణయం

**విజయవాడ, జై భీమ్ న్యూస్**

జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని తెలంగాణ జనసేన విభాగం నిర్ణయించింది. రాష్ట్రంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని జనసేన నిర్ణయించింది. ఈ మేరకు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ పేరుతో ప్రకటన విడుదలైంది. తెలంగాణలో పార్టీని బలోపేతం చేసే దిశగా, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలనే లక్ష్యంతో పార్టీ ఇప్పటికే కార్యాచరణను ప్రారంభించిందని ఆ ప్రకటనలో తెలిపారు. ఎన్నికలకు నెల రోజుల కంటే తక్కువ సమయం ఉన్నప్పటికీ, సాధ్యమైనన్ని స్థానాలలో పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లడం, పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ భావజాలాన్ని, ఆయన ఆశయాలను, తెలంగాణ ప్రాంతం పట్ల ఆయనకున్న అనుబంధాన్ని ప్రజలకు చేరవేయడం, తద్వారా తెలంగాణలో సరికొత్త రాజకీయ వేదికకు బలమైన పునాది వేయడమే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు తెలిపారు.

# టెంట్ మల్లన్న తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గ్రామానికి తాగునీటి సౌకర్యం

**పోచమ్మ గుడి వద్ద వాటర్ ట్యాంక్ ఘన ప్రారంభం**

**హన్మకొండ జిల్లా, కమలాపూర్ ఎ 11 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**



అంబాల గ్రామంలో మానవీయతకు, సేవాభావానికి నిదర్శనంగా నిలిచే కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామ నూతన 11వ వార్డు మెంబర్ కుక్కల మంజుల -- మలయ్య (టెంట్ హౌస్) తమ నానమ్మ, తాత, తండ్రి జ్ఞాపకార్థంగా గ్రామ ప్రజలకు ఎంతో అవసరమైన తాగునీటి సౌకర్యాన్ని కల్పించారు. తమ కుటుంబ పెద్దలు కీ.శే. కుక్కల లక్ష్మీదేవి -- సాయబెల్లి, కీ.శే. కుక్కల లింగయ్యల స్మృతికి అంకితంగా అంబాల గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద స్వంత ఖర్చులతో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. గ్రామ ప్రజలు నిత్యం వినియోగించుకునే తాగునీటి అవసరాన్ని గుర్తించి, దీర్ఘకాలికంగా ఉపయోగపడేలా ఈ ట్యాంక్‌ను నిర్మించడం విశేషంగా నిలిచింది. ఈ నెల 11 (ఆదివారం)న అంబాల, శ్రీరాములపల్లి గ్రామాల నూతన పాలకమండలి ఆధ్వర్యంలో వాటర్ ట్యాంక్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంబాల గ్రామ సర్పంచ్ కుమారస్వామి, ఉప సర్పంచ్ బోయిని శ్రవణ్ కుమార్, వార్డు సభ్యులు హనుమాన్ ప్రసాద్, కుమ్మరి నాగేశ్వర్ రావు, బోయిని విజయ్, కుమ్మరి చిరంజీవి, గూడూరి సాంబయ్య, జక్కుల మధు కృష్ణలు పాల్గొన్నారు. అలాగే శ్రీరాములపల్లి గ్రామ సర్పంచ్ చిలువేరు ఒదమ్మా మోహన్, ఉప సర్పంచ్ గుర్రం దిలీప్, వార్డు సభ్యులు బోయిని రాజ్ కుమార్, కంచనకుంట్ల రాజిరెడ్డి, గొర్రె కోటిరెడ్డి, పల్లపు మొగిలిలు హాజరయ్యారు. ప్రారంభోత్సవానికి ముందు పోచమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ట్యాంక్‌ను ప్రజలకు అంకితం చేశారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ--- గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రజా సమస్యలను గుర్తించి వ్యక్తిగతంగా ముందుకొచ్చి పరిష్కారం చూపడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా వేసవికాలంలో తాగునీటి కొరతను తగ్గించడంలో ఈ వాటర్ ట్యాంక్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. టెంట్ మల్లన్న మాట్లాడుతూ "నా తల్లిదండ్రులు, కుటుంబ పెద్దలు మాకు నేర్పిన ప్రధాన విలువ సేవ. వారి జ్ఞాపకార్థంగా గ్రామ ప్రజలకు నిత్యం ఉపయోగపడే పనిని చేయాలనే సంకల్పంతో ఈ తాగునీటి ట్యాంక్‌ను నిర్మించాం. అంబాల గ్రామ ప్రజలు వేసవికాలంలో నీటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండాలన్నదే మా ఉద్దేశ్యం. ఈ ట్యాంక్‌ను ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వినియోగించి, సంరక్షించుకోవాలని కోరుతున్నాను. గ్రామాభివృద్ధికి నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు మాట్లాడుతూ వ్యక్తిగత ఖర్చులతో ప్రజలకు మేలు చేసే పనులు చేపట్టడం అభినందనీయమని, ఇది గ్రామంలోని ఐక్యతకు, సేవాభావానికి నిదర్శనమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పోచమ్మ దేవి ఆశీస్సులతో గ్రామానికి మేలు చేకూరే ఈ తాగునీటి సౌకర్యం దీర్ఘకాలంగా ప్రజలకు ఉపయోగపడాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. హన్మకొండ జిల్లా, కమలాపూర్ మండలం అంబాల గ్రామంలో ఈ కార్యక్రమం సామాజిక బాధ్యతకు ఆదర్శంగా నిలిచిందని స్థానికులు ప్రశంసించారు.



# దళిత మహిళను హత్య చేసి, ఆమె కూతురిని కిడ్నాప్ చేసిన నిందితుడి అరెస్టు

మొదటి పేజీ తరువాయి

పోలీసు దర్యాప్తు ద్వారా ఇంకా నిర్ధారించబడలేదు. ఈ సంఘటన నేపథ్యం: మీరట్‌లోని సర్ధన పోలీస్ స్టేషన్ పరిధిలోని కప్సాద్ గ్రామంలో జనవరి 8వ తేదీ ఉదయం ఈ సంఘటన జరిగింది. యువతి మరియు ఆమె తల్లి పొలంలో పనికి వెళుతుండగా నిందితుడు పరాస్ సోమ్ వారిని దారిలో ఆపి యువతితో అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు. యువతి తల్లి తన కుమార్తెను కాపాడటానికి ప్రయత్నించినప్పుడు, నిందితుడు పరాస్ పదునైన ఆయుధంతో ఆమె తలపై కొట్టాడు. ఫలితంగా, ఆమె తీవ్రంగా గాయపడింది. స్థానికులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లినప్పటికీ, తీవ్ర రక్తస్రావం కారణంగా ఆమె మరణించినట్లు సమాచారం. తల్లి తలపై కొట్టిన తర్వాత, నిందితుడు పరాస్ తన సహచరులతో కలిసి యువతిని కిడ్నాప్ చేశాడు. నిందితుడి సహచరులలో ఒకరి పేరు సునీల్ కుమార్ అని ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.

**రాజకీయ నాయకుల ఖండన**

దళిత మహిళ హత్య మరియు ఆమె కుమార్తె అపహరణ ఉత్తరప్రదేశ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. భీమ్ ఆర్మీతో సహా దళిత సంస్థలు ఈ సంఘటనను ఖండించాయి మరియు నిరసనలు తెలిపాయి. మాయావతి, అఖిలేష్ యాదవ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి రాజకీయ నాయకులు స్పందించారు. బాధితురాలి కుటుంబాన్ని కలవడానికి వెళ్తున్న చంద్రశేఖర్ ఆజాద్‌ను శనివారం పోలీసులు అడ్డుకున్నారు. హత్య, కిడ్నాప్ మరియు ఎస్సీ,ఎస్టీ (అత్యాచారాల నివారణ) చట్టం కింద పోలీసులు కేసు నమోదు చేశారు. శాంతిభద్రతలను కాపాడటానికి గ్రామంలో భారీ భద్రతను మోహరించారు. రాజకీయ సందర్శనలను నివారించడానికి రోడ్లను మూసివేశారు. బాధితురాలి కుటుంబం మొదట్లో అంత్యక్రియలు నిర్వహించడానికి నిరాకరించింది. నిందితులను అరెస్టు చేయాలని మరియు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. హత్యకు గురైన మహిళ కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం మరియు భద్రత కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

# సమ్మక్క-సారలమ్మ జాతర తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక





**ప్రపంచానికి మేడారం జాతరను పరిచయం చేస్తాం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**జాతర ఏర్పాట్లకు రూ.251 కోట్లు : జనవరి 15లోపు పనుల పూర్తి**

**మేడారం, ములుగు జిల్లా, 11 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

సమ్మక్క--సారలమ్మ మహాజాతర కేవలం గిరిజనుల పండుగ మాత్రమే కాకుండా తెలంగాణ గుండె చప్పుడు, ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీక అని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మేడారం జాతరను రాష్ట్ర స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం మేడారంలో జాతర ఏర్పాట్లపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాశ్వత నిర్మాణాలతో ఏర్పాట్లు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ ఏడాది జాతర నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం మొత్తం రూ.251 కోట్లు వెచ్చిస్తోందని, ఇందులో జాతర నిర్వహణకు రూ.150 కోట్లు, శాశ్వత దేవాలయ నిర్మాణ పనులకు రూ.101 కోట్లు కేటాయించినట్లు వివరించారు. ప్రస్తుతం పనులు సగటున 85 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను జనవరి 15లోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పూర్తి చేసిన పనులకు 24 గంటల్లోనే బిల్లులు మంజూరు చేస్తున్నామని స్పష్టం చేశారు. జాతర పూర్తయ్యే వరకు ఆరోగ్యం, విద్యుత్, పంచాయతీ రాజ్ సహా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

**మేడారం మాస్టర్ ప్లాన్‌తో దర్శన సామర్థ్యం పెంపు..**


సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర వివరాలు వెల్లడిస్తూ, మేడారం ప్రాంతాన్ని కోర్ ఏరియా, పెరిఫెరల్ ఏరియాలుగా విభజించినట్లు తెలిపారు. గత జాతరలో కోర్ ఏరియా విస్తీర్ణం 32 వేల చదరపు అడుగులుగా ఉండగా, ఈసారి దాన్ని 54 వేల చదరపు అడుగులకు విస్తరించినట్లు చెప్పారు. ఒకేసారి దర్శనం చేసే భక్తుల సామర్థ్యాన్ని 3 వేల నుంచి 8 వేల మందికి పెంచినట్లు వెల్లడించారు. జాతర లైవ్ కవరేజ్‌కు నాలుగు మీడియా వాచ్ టవర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**భద్రత, రవాణా, ఆరోగ్యం – విస్తృత ఏర్పాట్లు..**

జాతర భద్రత కోసం పోలీస్ శాఖ మొత్తం 13 వేల మంది సిబ్బంది, 480 సీసీ కెమెరాలు, 20 డ్రోన్‌లతో నిఘా ఏర్పాటు చేసింది. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 50 పడకల ఆసుపత్రి, 30 హెల్త్ క్యాంపులు, 30 '108' అంబులెన్సులు, 24x7 వైద్య సేవలు అందుబాటులో ఉంచారు. రవాణా శాఖ 51 పాయింట్ల నుంచి 3,600 ఆర్టీసీ బస్సులు నడుపుతుండగా, ఈసారి సుమారు 20 లక్షల మంది భక్తులు జాతరకు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. విద్యుత్, పారిశుద్ధ్యం, ల్యాండ్‌స్కేపింగ్ పనులు నిరంతరం పర్యవేక్షణలో కొనసాగుతున్నాయి. మంత్రి సీతక్క మాట్లాడుతూ, గంటకు సగటున వెయ్యి వాహనాలు మేడారానికి చేరుకుంటున్నాయని, ఆదివారం ఒక్కరోజే సుమారు ఐదు లక్షల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని తెలిపారు. జాతర పనులపై తాను అక్కడే ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తానన్నారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జాతర సమయంలో క్రౌడ్ కంట్రోల్‌కు ఆధునిక సాంకేతికత వినియోగిస్తామని, తొక్కిసలాట వంటి ఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మేడారం జాతర తెలంగాణ గుండె చప్పుడుగా నిలుస్తుందని, ఆదివాసీల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఈ మహాజాతరను ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్నారని వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ మేడారం మహాజాతరను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా తదితర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తులకు కమిటీ ఆహ్వానం

**కమిటీకి అధ్యక్షులుగా అబ్బరబోయిన అనిల్, ఉపాధ్యక్షులుగా బండి హరీష్**




**కమలాపూర్, 11 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

మాదన్నపేట గ్రామ పరిధిలో నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ సమ్మక్క--సారలమ్మ మహాజాతరను భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా వైభవంగా నిర్వహించనున్నట్లు జాతర ఉత్సవ కమిటీ ప్రకటించింది. ఈ మహాజాతరకు ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కమిటీ వివరాల ప్రకారం జనవరి 28 నుంచి 31, 2026 వరకు జాతర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జనవరి 28న శ్రీ సారలమ్మ దేవత గద్దకు పూజలు, జనవరి 29న శ్రీ సమ్మక్క దేవత గద్దకు పూజలు, జనవరి 30న వనదేవతలకు బోనాలు--పూజా కార్యక్రమాలు, జనవరి 31న సమ్మక్క--సారలమ్మ వనప్రవేశం (వనదేవతల తిరుగు ప్రయాణం) కార్యక్రమాలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూజా విధానాలు, నైవేద్యాలు, సేవా కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు కమిటీ వెల్లడించింది. భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ, పరస్పర సహకారంతో జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ జాతర ఉత్సవ కమిటీకి అధ్యక్షులుగా అబ్బరబోయిన అనిల్, ఉపాధ్యక్షులుగా బండి హరీష్ వ్యవహరిస్తుండగా, కమిటీ సభ్యులుగా అబ్బరబోయిన రాజు, గోసుల రాజు, బండి కుమారస్వామి, బండి రాజు, కిన్నెర వెంకటేష్, బండి రవి, అబ్బరబోయిన శేఖర్, అబ్బరబోయిన కృష్ణమూర్తి, అబ్బరబోయిన కుమారస్వామి, గిరివేడి కిరణ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సమ్మక్క--సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ ప్రజలకు, భక్తులకు హృదయపూర్వక ఆహ్వానం పలికింది.

# యువత క్రీడలకు ప్రోత్సాహం - షెట్‌పల్లి గ్రామంలో క్రికెట్ బ్యాట్ల స్పాన్సర్



**చెన్నూరు, 11 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

చెన్నూరు నియోజకవర్గం, కోట్పల్లి మండలంలోని షెట్‌పల్లి గ్రామంలో యువత క్రీడా ప్రతిభను ప్రోత్సహించే దిశగా గ్రామ సర్పంచ్ మంత్రి గోపికృష్ణ మరో ప్రశంసనీయ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ యువత క్రికెట్ ఆటల పట్ల చూపుతున్న ఆసక్తిని గమనించిన సర్పంచ్ గారు, వారి క్రీడా అభిరుచులను మరింత ఉత్సాహపరిచేందుకు రెండు క్రికెట్ బ్యాట్లను స్వయంగా స్పాన్సర్ చేసి యువతకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ---యువత క్రీడల వైపు మళ్లితే ఆరోగ్యం మెరుగుపడడమే కాకుండా క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో క్రీడలకు సరైన ప్రోత్సాహం అందిస్తే భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయిలో మంచి క్రీడాకారులు ఎదగడానికి అవకాశాలు విస్తరిస్తాయని అన్నారు. గ్రామ యువత ఈ కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేస్తూ, నిరంతరం సహకరిస్తున్న సర్పంచ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు కొనసాగించాలని వారు ఆకాంక్షించారు.

# కాజీపేటలో 58వ సీనియర్ జాతీయ ఖో-ఖో ఛాంపియన్‌షిప్ ఘనంగా ప్రారంభం





**కాజీపేట, 11 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**


హనుమకొండ జిల్లా కాజీపేట రైల్వే స్టేడియంలో ఆదివారం 58వ సీనియర్ జాతీయ ఖో-ఖో ఛాంపియన్‌షిప్ (మెన్, విమెన్) పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దేశవ్యాప్తంగా ఖో-ఖో క్రీడాకారులు, క్రీడాభిమానులు భారీ సంఖ్యలో హాజరై ఈ జాతీయ స్థాయి క్రీడా పండుగకు విశేషమైన ఆదరణను అందించారు. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర పౌరసరఫరాలు, సాగునీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఖో-ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సుధాంశ్ మిట్టల్, రాష్ట్ర ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. వీరందరూ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, చారిత్రక వరంగల్ నగరంలో జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలను నిర్వహించడం గర్వకారణమని అన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఈ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 79 జట్లు పాల్గొంటుండగా, సుమారు 1400 మంది క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని చెప్పారు. క్రీడాకారుల కోసం వసతి, భోజనం, రవాణా, వైద్య సదుపాయాలు సహా అవసరమైన అన్ని ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిందని వివరించారు. కబడ్డీ, ఖో-ఖో వంటి సంప్రదాయ భారతీయ క్రీడలు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రాచుర్యం పొందాయని, యువతలో శారీరక దృఢత్వం, క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇతర క్రీడలతో పాటు ఈ దేశీయ క్రీడలను కూడా ప్రభుత్వం సమానంగా ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా చారిత్రక వారసత్వానికి మాత్రమే కాకుండా క్రీడా రంగంలోనూ విశేష గుర్తింపు పొందిందని, ఇక్కడి నుంచి అనేక మంది ప్రతిభావంతమైన క్రీడాకారులు దేశానికి సేవలందిస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, క్రీడల ద్వారా దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవం తీసుకురావాలని యువతకు పిలుపునిచ్చారు. భారతదేశంలో పుట్టిన విశ్వ క్రీడగా ఖో-ఖో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాలన్నారు. ఖో-ఖోతో పాటు ఇతర క్రీడల అభివృద్ధి కోసం మౌలిక వసతులను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో జే.ఎం.ఎస్‌లోని ఇండోర్ స్టేడియం అభివృద్ధి, ఖో-ఖో సహా ఇతర క్రీడల ప్రోత్సాహం కోసం రూ. కోటిన్నర నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖో-ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు సుధాంశ్ మిట్టల్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఖో-ఖో క్రీడకు ఆదరణ రోజురోజుకూ పెరుగుతోందని, ఇలాంటి జాతీయ స్థాయి పోటీలు క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఖో-ఖో అభివృద్ధిలో ముందంజలో ఉండడం ప్రశంసనీయమని తెలిపారు. అలాగే రాష్ట్ర ఖో-ఖో అసోసియేషన్ అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోనే ఈ స్థాయిలో జాతీయ పోటీలను విజయవంతంగా నిర్వహించగలుగుతున్నామని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు, విద్యార్థులు, యువత హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జట్లు తొలి పోటీల నుంచే హోరాహోరీగా తలపడుతూ ఛాంపియన్‌షిప్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొత్తంగా కాజీపేట వేదికగా ప్రారంభమైన 58వ సీనియర్ జాతీయ ఖో-ఖో ఛాంపియన్‌షిప్ తెలంగాణ రాష్ట్రానికి, వరంగల్ జిల్లాకు క్రీడా రంగంలో మరో ప్రతిష్టాత్మక గుర్తింపుగా నిలుస్తోంది.



జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# నేషనల్ గేమ్స్‌లో సత్తా చాటిన ఆర్ జి ఎన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ నేషనల్ యూత్ ప్రెసిడెంట్ సభ్యుడు





**హైద్రాబాద్, 11 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ్ గ్రామానికి చెందిన యువకుడు భూక్య ప్రకాష్ నేషనల్ గేమ్స్‌లో అసాధారణ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో గ్రామానికి గౌరవం తీసుకొచ్చాడు. ఒరిస్సా రాష్ట్రంలోని కటక్ లో నిర్వహించిన 33వ జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్ లో గోల్డ్ మెడల్ సాధించి అండర్--19 నేషనల్ ఛాంపియన్‌గా నిలిచినట్లు ఆయన తల్లిదండ్రులు భూక్య స్వరూప--రవి తెలిపారు. ఈ ఘన విజయం వెనుక దొంతి మాధవ రెడ్డి గారి ఆశీస్సులు, ప్రోత్సాహం ఉన్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మారుమూల గ్రామం నుంచి జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడం పట్ల గ్రామస్తులు గర్వం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, తాత--నానమ్మలు, పెద్దనాన్నలు, మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్--సరిత, గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్, భూక్య శ్రీనివాస్--శ్రీదేవి తదితర కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. భూక్య ప్రకాష్ హైదరాబాద్‌లోని హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ లో విద్యాభ్యాసం పూర్తి చేసి, ప్రస్తుతం పుణే లోని స్పోర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. అక్కల్ చెడ్ గ్రామాన్ని జాతీయ స్థాయిలో నిలిపిన ప్రకాష్ మరిన్ని విజయాలు సాధించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. అలాగే ఆర్ జి ఎన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ నేషనల్ ప్రెసిడెంట్, ఫౌండర్ దేవానంద నాయుడు, నేషనల్ సెక్రటరీ భూక్య శ్రీనివాస్ ---సంస్థ సభ్యుడైన భూక్య ప్రకాష్ నేషనల్ జూనియర్ గోల్డ్ మెడల్ సాధించడం ఎంతో గౌరవకరమని పేర్కొంటూ హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# ఒడ్డె ఓబన్న 219వ జయంతి ఘనంగా నిర్వహణ



**వరంగల్, 11 జనవరి 2026 (జై భీమ్ న్యూస్)**

తొలి స్వతంత్ర సమరయోధుడు, బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు ఒడ్డె ఓబన్న 219వ జయంతి ఉత్సవాలను వరంగల్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 10:00 గంటలకు వరంగల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన త్యాగాలు, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్రను వక్తలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పుష్పలత, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి డి. వీరన్న, శంకరయ్య, జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే వడ్డెర కుల సంఘ నాయకులు---జిల్లా అధ్యక్షులు బొంత ఐలయ్య, ప్రధాన కార్యదర్శి శివరాత్రి ప్రదీప్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఒడ్డె ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం ద్వారా యువతలో దేశభక్తి, త్యాగభావన పెంపొందుతుందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# భగవాన్ కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు



**రాయపర్తి, 11 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన ఐత భగవాన్ కుటుంబానికి మిత్రులు మానవీయతతో అండగా నిలిచారు. భగవాన్ కుటుంబానికి అవసరమైన సహాయంగా 50 కేజీల బియ్యం మరియు ఒక నూనె క్యాన్‌ను అందజేసి తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భగవాన్ మిత్రులు ఐత అఖిల్, గౌరీ రాకేష్, గౌరీ వేణు, గౌరీ చింటూ, ఐత శివ, గౌరీ భారత్, ఐత కలీమ్, గౌరీ రంజిత్, గౌరీ మునిరాజ్, ఐత సురేష్, గౌరీ మణి, గౌరీ సతీష్, ఐత నవీన్, గౌరీ శ్రీనివాస్, ఐత రేవంత్, గౌరీ లడ్డు తదితరులు పాల్గొన్నారు. కష్టకాలంలో స్నేహితుని కుటుంబానికి అండగా నిలవడం ద్వారా నేటి సమాజానికి ఆదర్శంగా నిలిచారని స్థానికులు ప్రశంసించారు. ఈ సందర్భంగా భగవాన్ కుటుంబ సభ్యులు మిత్రులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి సేవాభావ కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, మానవీయ విలువలను మరింత బలపరుస్తాయని వారు పేర్కొన్నారు.

# నాచారం ఓల్డ్ విలేజ్‌లో సిడిఎస్ జిమ్ ప్రారంభం

ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**హైద్రాబాద్, 11 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

నాచారం ఓల్డ్ విలేజ్‌లోని సిడిఎస్ (సిడిఎస్) బిల్డింగ్‌లో ఏర్పాటు చేసిన నూతన జిమ్‌ను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జిమ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే, అక్కడ ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలు, సౌకర్యాలను చూసి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ --- నేటి వేగవంతమైన జీవనశైలిలో యువతతో పాటు అన్ని వయసుల వారు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. ఇలాంటి జిమ్‌ల ఏర్పాటు వల్ల ప్రజల్లో ఆరోగ్యకర జీవనశైలి అలవడుతుందని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. నాచారం ప్రాంత ప్రజలకు ఈ సిడిఎస్ జిమ్ ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన ఆయన, సిడిఎస్ బిల్డింగ్ ఆవరణలో త్వరలోనే ఒక ఓపెన్ జిమ్ ను కూడా ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, యువకులు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాపట్ల సీఐ రాంబాబు 'సింగం' స్టైల్ ఆపరేషన్

కిక్కిరిసిన కృష్ణ ఎక్స్‌ప్రెస్‌లో డెకాయిటీ గ్యాంగ్ వేట
3 నిమిషాల్లో ఐదుగురు అరెస్ట్

**హైద్రాబాద్, 11 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**



మహారాష్ట్రలో బ్యాంకు మేనేజర్‌ను కత్తితో బెదిరించి భారీ నగదుతో పరారవుతున్న కరుడుగట్టిన డెకాయిటీ ముఠాకు బాపట్ల పోలీసులు చుక్కలు చూపించారు. ఈ ఉత్కంఠభరిత ఆపరేషన్‌లో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ప్రదర్శించిన ధైర్యసాహసం, సమయస్ఫూర్తి ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. మహారాష్ట్ర పోలీసుల నుంచి సమాచారం అందగానే జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ వెంటనే అప్రమత్తం చేస్తూ, క్రైమ్ డీఎస్పీతో కలిసి సీఐ రాంబాబుకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిందితులు కృష్ణ ఎక్స్‌ప్రెస్లో ప్రయాణిస్తున్నారని తెలుసుకున్న సీఐ, రైలు బాపట్ల స్టేషన్‌కు చేరుకునేలోపు తన బృందంతో వ్యూహరచన చేశారు. పండుగ సెలవుల కారణంగా రైలులో ప్రయాణికుల రద్దీ విపరీతంగా ఉండటంతో, నిందితులు తప్పించుకునే అవకాశముందని అంచనా వేసిన సీఐ రాంబాబు, మఫ్టీలో ఉన్న సిబ్బందిని స్టేషన్ అంతటా వ్యూహాత్మకంగా మోహరించారు. రైలు ఆగిన వెంటనే సీఐ నేరుగా బోగీలోకి దూసుకెళ్లి, మారణాయుధాలు (కత్తి) ఉన్నాయన్న ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా అడుగులు వేశారు. నిందితులు తేరుకునేలోపే వారిని చుట్టుముట్టి కదలకుండా అదుపులోకి తీసుకుని, కేవలం 3 నిమిషాల్లోనే ఐదుగురిని రైలు కిందకు దించారు. వారి వద్ద నుంచి రూ. 6,72,700 నగదును పోలీసులు రికవరీ చేశారు. రైలు కదిలే వేళ గొలుసు లాగి తప్పించుకునే అవకాశాన్ని కూడా సీఐ పక్కా ప్లానింగ్‌తో దెబ్బతీశారు. ఈ ఆపరేషన్‌పై రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ప్రత్యేకంగా ఫోన్ చేసి సీఐ రాంబాబును అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సీఐ రాంబాబు వంటి చురుకైన అధికారుల వల్లే బాపట్ల జిల్లాలో నేరస్తులకు వణుకు పుడుతోందని కొనియాడారు.

# రక్తదానం మరొక ప్రాణాన్ని కాపాడుతుంది

మాజీ మంత్రి అరవింద్ లింబావలి

**బెంగళూరు (మహదేవపుర నియోజకవర్గం) జై భీమ్ న్యూస్ :**



"రక్తదానం మరొక ప్రాణాన్ని కాపాడటమే కాకుండా మన ఆరోగ్యం నుండి అవాంఛిత కొవ్వును తొలగించడంలో కూడా సహాయపడుతుంది" అని మాజీ మంత్రి అరవింద్ లింబావలి అన్నారు. "ప్రపంచ యువజన దినోత్సవం" సందర్భంగా, రాష్ట్రోత్థాన్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో హగ్దూర్ అమృత భారతి విద్యా కేంద్రంలో ఈ ప్రాంతపులోని మండల యువ మోర్చా రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది.
కార్యక్రమంలో పాల్గొని తరువాత మాట్లాడిన వారు ఇలా అన్నారు: ప్రమాదాలు మరియు ప్రసవ సందర్భాలలో రక్తదానం అవసరం ఎక్కువగా ఉంటుంది, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలి అని అన్నారు. ప్రమాదాలు మరియు ప్రసవ సందర్భాలలో రక్తదానాల అవసరం పెరుగుతుంది, మరియు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలి. యువత రక్తదానం చేయడం వల్ల వారు ఆరోగ్యంగా ఉండగలరని ఆయన అన్నారు. బలమైన మరియు సాధికారత కలిగిన సమాజాన్ని నిర్మించడంలో యువత ముందంజలో ఉన్నారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం గర్వించదగ్గ మరియు ప్రశంసనీయమైన చర్య, "అని ఆయన అన్నారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు మరిన్ని తరచుగా జరగాలని, ఈ శిబిరాన్ని విజయవంతం చేసినందుకు యువమోర్చా బృందాన్ని ఆయన అభినందించారు. శిబిరం సందర్భంగా, రక్తదానం చేసిన వారికి పండ్లు పంపిణీ చేసి, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా, నగర్ మండల అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, నాయకులు ఎల్. రాజేష్, ప్రభు, శ్రీనివాస్, యోగేష్, నంజే గౌడ, యువమోర్చా అధ్యక్షుడు నవీన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# హన్మకొండలో ఘనంగా ఎస్ మీడియా వరంగల్ సంస్థ లోగో ఆవిష్కరణ





**హన్మకొండ, 11 జనవరి 2026(జై భీమ్ న్యూస్)**

హన్మకొండలోని నేరెళ్ల వేణుమాధవ్ ప్రాంగణంలో ఎస్ మీడియా వరంగల్ సంస్థ ఛానల్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ లోగోను ఆలేటి శ్యామ్ రూపకల్పన చేయగా, రాష్ట్ర ముదిరాజ్ సంఘం మహాసభ అధ్యక్షుడు, శాసనమండలి డిప్యూటీ వైస్ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ చేతుల మీదుగా అధికారికంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేందర్ శర్మ, ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గట్టు మహేష్ బాబు, మహేశ్వరం ఉపేందర్ (విశ్వబ్రాహ్మణ సంఘం), చార్టెడ్ అకౌంటెంట్ త్రిపురనేని గోపీచంద్, శివానందమూర్తి ట్రస్ట్ చైర్మన్ శివానందమూర్తి, ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాసరావు, ఘంటశాల గాయకుడు శరత్ చంద్ర పాల్గొన్నారు. అదేవిధంగా భారత మాజీ ప్రధాని కీర్తిశేషులు పీవీ నరసింహారావు సోదరుని కుమారుడు పీవీ మదన్మోహన్, మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి తమ్మారావు, పోలీస్ కళాబృందం గాయకుడు రామారావు, బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర కన్వీనర్ వల్లూరి పవన్ కుమార్, ఆంధ్రజ్యోతి కల్చరల్ రిపోర్టర్ తిరునగరి నరేందర్ తదితర ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పలువురు ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ లోగో ఆవిష్కరణ, ఎస్ మీడియా వరంగల్ సంస్థకు కొత్త గుర్తింపునిస్తూ మీడియా రంగంలో మరింత విస్తరణకు దోహదపడుతుందని వక్తలు పేర్కొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు వైద్యులు సీపీఆర్ నేర్పిస్తే, వారు ఎన్నో ప్రాణాలు కాపాడుతారు: రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

పాఠశాలల్లో విద్యార్థులకు వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలామంది ప్రాణాలు కాపాడవచ్చని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే సోషల్ డాక్టర్‌నని అన్నారు. ప్రజారోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాలసీలను మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని ప్రకటించారు. ఇందుకోసం వైద్యులు సూచనలు ఇవ్వాలని కోరారు. వైద్యులు ప్రజలు, సమాజంపై తమ బాధ్యతను ఎప్పుడూ మరిచిపోకూడదని అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని, అదే సమయంలో ప్రజల నాడిని పట్టుకోవడం మరిచిపోవద్దని సూచించారు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. ఆరోగ్య రంగంలో ఆవిష్కరణల్లో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందని ముఖ్యమంత్రి అన్నారు.

# ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేస్తే సహించేది లేదు



**అణాపైసాతో సహా వసూలు చేస్తాం**
**ధరణి లోని లోపాలతో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు**
**రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర ఆడిటింగ్ నిర్వహిస్తాం**
**భూభారతి పోర్టల్‌లో అక్రమాలకు కళ్లెం**
**రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

హైద్రాబాద్, 11 జనవరి 2026(జై భీమ్ న్యూస్)

ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగానికి పాల్పడిన వారిపై అత్యంత కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం మినిస్టర్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో, రాష్ట్రంలోని జనగాం తదితర ప్రాంతాల్లో వెలుగులోకి వచ్చిన స్టాంప్ డ్యూటీ చెల్లింపుల అక్రమాలపై మంత్రి లోతుగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల లావాదేవీలపై ఆడిటింగ్ నిర్వహించగా మొత్తం 52 లక్షల లావాదేవీల్లో 4,800 లోపాలు గుర్తించామని తెలిపారు. వీటిలో దాదాపు 3,000 లోపాలు రంగారెడ్డి, యాదాద్రి జిల్లాల్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఈ లోపాలకు సంబంధించిన మొత్తాన్ని అణాపైసాతో సహా తప్పకుండా రికవరీ చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ యంత్రాంగం ఇటీవల నిర్వహించిన ఆడిటింగ్‌లో, భూముల రిజిస్ట్రేషన్ కోసం ప్రజలు చెల్లించిన స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చలాన్ సొమ్ము పక్కదారి పట్టినట్లు గుర్తించామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్లోని సాంకేతిక లోపాలను ఆసరాగా చేసుకుని కొందరు అక్రమాలకు పాల్పడిన ఘటనపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్‌లో సరైన ఆడిటింగ్ విధానం లేకపోవడమే ఇలాంటి అక్రమాలకు ప్రధాన కారణమని ప్రాథమికంగా గుర్తించామని తెలిపారు. ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి, లోతైన విచారణ జరిపించి బాధ్యులను గుర్తించి చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కూడా అధికారులను ఆదేశించారు. అక్రమాల్లో రెవెన్యూ అధికారుల పాత్ర ఉందా లేదా అన్న అంశంపై కూడా సమగ్ర విచారణ జరపాలని, ఎవరైనా తప్పు చేసినట్టు తేలితే ఎంత పెద్దవారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి తేల్చిచెప్పారు. ధరణి పోర్టల్ అమలులోకి వచ్చిన నాటి నుంచి గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన అన్ని లావాదేవీలపై రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర ఆడిటింగ్ నిర్వహించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే, భూభారతి పోర్టల్లో అక్రమాలకు తావు లేకుండా కఠిన నియంత్రణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలు, ప్రభుత్వానికి రావలసిన ఒక్క పైసా సొమ్ము దుర్వినియోగం చేసినా సహించేది లేదని మంత్రి స్పష్టమైన హెచ్చరిక చేశారు. ప్రజల సొమ్ముతో ఆడుకున్న వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షిస్తామని, ఇకపై ఇలాంటి అక్రమాలకు ఎలాంటి అవకాశం ఉండదని మంత్రి స్పష్టం చేశారు.

# నేషనల్ గేమ్స్‌లో సత్తా చాటిన భూక్య ప్రకాష్









**జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్**

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

చెన్నారావు పేట మండలం అక్కల్ చెడ గ్రామానికి చెందిన యువకుడు భూక్య ప్రకాష్ నేషనల్ గేమ్స్‌లో ప్రతిభ చాటి జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాడు. ఒడిశా రాష్ట్రం కటక్ నగరంలో నిర్వహించిన 33వ జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న భూక్య ప్రకాష్ గోల్డ్ మెడల్ సాధించి అండర్--19 నేషనల్ ఛాంపియన్‌గా నిలిచాడు. నర్సంపేట నియోజకవర్గానికి చెందిన నాయకుల ప్రోత్సాహంతో పాటు కుటుంబ సభ్యుల అండతో ప్రకాష్ ఈ విజయాన్ని సాధించినట్లు తల్లిదండ్రులు భూక్య స్వరూప, రవి తెలిపారు.మారుమూల ప్రాంతమైన అక్కల్ చెడ గ్రామానికి చెందిన యువకుడు జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం గ్రామానికి గర్వకారణమని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ విజయంపై ప్రకాష్ తాత, నానమ్మ,పెద్దనాన్నలు, కుటుంబ సభ్యులు, మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, గ్రామ సర్పంచ్ భూక్య బుజ్జి సురేష్, భూక్య శ్రీనివాస్, శ్రీదేవి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. భూక్య ప్రకాష్ హైదరాబాద్‌లోని హకీంపేట స్పోర్ట్స్ పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేశాడు. ప్రస్తుతం పుణేలోని స్పోర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను కొనసాగిస్తున్నాడు. చిన్న గ్రామం నుంచి జాతీయ స్థాయికి ఎదిగి అక్కల్ చెడ గ్రామానికి గుర్తింపు తీసుకొచ్చిన ప్రకాష్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆర్ జి ఎన్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ నాయకులు స్పందిస్తూ,తమ సంస్థ సభ్యుడైన భూక్య ప్రకాష్ జూనియర్ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించడం ఎంతో గౌరవంగా ఉందని తెలిపారు. ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# మన శంకర వరప్రసాద్ గారు చిత్ర ప్రమోషన్స్‌లో నయనతార

**కారణమేంటో చెప్పిన అనిల్ రావిపూడి**
**పనిచేసే ప్రతి ఆర్టిస్ట్, టెక్నీషియన్‌కు పూర్తి కంఫర్ట్ ఇస్తానన్న అనిల్ రావిపూడి**
**ఎదుటి వ్యక్తితో భావోద్వేగ అనుబంధం ఏర్పడితే, మొదట చేయనని అనుకున్న వారు కూడా ముందుకు వస్తారని వెల్లడి**
**నయనతార విషయంలో అదే జరిగిందని అభిప్రాయపడ్డ అనిల్ రావిపూడి**



క్రేజీ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. నయనతార కథనాయికగా నటించగా, వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ప్రమోషన్స్ ప్రస్తుతం జోరుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అనిల్ రావిపూడి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇప్పటివరకు విడుదలైన టీజర్, ట్రైలర్‌లో చూపించని ఓ బలమైన ఎమోషనల్ పాయింట్ సినిమాలో ఉందని తెలిపారు. కామెడీతో పాటు భావోద్వేగాలతో నిండిన ప్రయాణం ఈ చిత్రంలో ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా చిరంజీవి, నయనతార, పిల్లల మధ్య వచ్చే సన్నివేశాలు ప్రేక్షకుల హృదయాలను తాకుతాయని అన్నారు. భార్యాభర్తల మధ్య సమస్యలు వచ్చినప్పుడు వాటిని ఎలా ఎదుర్కొంటారనే అంశాన్ని కొత్త కోణంలో చూపించామని వెల్లడించారు. అలాగే చిత్ర ప్రమోషన్స్‌లో నయనతార పాల్గొనడంపై స్పందించిన అనిల్ రావిపూడి .. పనిచేసే ప్రతి ఆర్టిస్ట్, టెక్నీషియన్‌కు పూర్తి కంఫర్ట్ ఇస్తానని చెప్పారు. నిజాయతీగా కోరినప్పుడు ఎదుటి వ్యక్తితో భావోద్వేగ అనుబంధం ఏర్పడితే, మొదట చేయనని అనుకున్న వారు కూడా ముందుకు వస్తారని అన్నారు. నయనతార విషయంలో కూడా అదే జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆమె ఎంతో నిజాయతీగా వ్యవహరిస్తారని, ఒక విషయం నమ్మితే తప్పకుండా చేసి తీరుతారని అనిల్ రావిపూడి స్పష్టం చేశారు. సాధారణంగా తన సినిమాల ప్రమోషన్లకు దూరంగా ఉండే నయనతార ఈ చిత్రం కోసం తన రూల్స్ బ్రేక్ చేయడంపై అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సినీ వర్గాల్లోనూ ఇది హాట్ టాపిక్‌గా ఉండటంతో అనిల్ రావిపూడి క్లారిటీ ఇచ్చారు.

# మన శంకరవరప్రసాద్ గారి హవా.. నిమిషాల్లోనే హౌస్‌ఫుల్!

**చిరు, వెంకీల 'మన శంకరవరప్రసాద్ గారు' అడ్వాన్స్ బుకింగ్స్ షురూ**
**ప్రారంభమైన నిమిషాల్లోనే ప్రధాన నగరాల్లో హౌస్‌ఫుల్**
**ఈ రాత్రి 8 గంటల నుంచి ప్రత్యేక ప్రీమియర్ షోలకు అనుమతి**
**తెలంగాణలో రూ.600, ఏపీలో రూ.500గా ప్రీమియర్ టికెట్ ధర**



సంక్రాంతి పండుగ సందడిని ఒక్కరోజు ముందే తీసుకొస్తూ, మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేశ్ నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా హవా మొదలైంది. రేపు (జనవరి 12) ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ చిత్రం అడ్వాన్స్ బుకింగ్స్ ఈరోజు ప్రారంభం కాగా, అభిమానుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. బుకింగ్స్ తెరిచిన నిమిషాల్లోనే హైదరాబాద్, వైజాగ్, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లోని థియేటర్లలో 'హౌస్‌ఫుల్' బోర్డులు దర్శనమిచ్చాయి. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో అభిమానుల కోరిక మేరకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు స్పెషల్ ప్రీమియర్ షోలకు అనుమతినిచ్చాయి. నేటి రాత్రి 8 గంటల నుంచే ఈ ప్రత్యేక ప్రదర్శనలు ప్రారంభం కానున్నాయి. ఈ స్పెషల్ ప్రీమియర్ షోల కోసం టికెట్ ధరలను కూడా ఖరారు చేశారు. తెలంగాణలో టికెట్ ధర రూ. 600గా నిర్ణయించగా, ఆంధ్రప్రదేశ్‌లో రూ. 500గా అందుబాటులో ఉంచారు. భారీ తారాగణం, పండుగ సీజన్ కావడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.